# త్రిభుజం

కాశీనాథ బిన్నం

రమణయ్యను చూసి చాలా రోజులయింది నాకూ అతనికున్న అనుబంధం చాలా స్వల్పమే అయినా అతనితోటి మైత్రిబందాని కది చాలదా? ఈ కథ చదివే పాఠకులకి మొదట్లోనే నేను క్షమాపణ చెప్పుకుంటున్నా ఎందుకంటే రమణయ్యను ఈ కథ ద్వారా విలన్‌ని చేశానని పొరబడి అనుకోకండని మరిమరి మనవిలాంటిదే చెప్పుకుంటున్నా సరి రమణయ్యకు నాకు ఎక్కడ పరిచయమైందో చెబుతా

ఆ రోజు స్కూల్లో నేను అయిదవ తరగతి కనుకుంటా లెక్కలు చెప్పుకుంటున్నా సమయం మద్యాన్నం మొదటి పిరియడు పిల్లలు హడావిడిగా లెక్క లేస్తున్నారు లెక్కలు చెప్పడంలో నాకు మొదట్నుండీ ఇష్టం అన్ని సబ్జక్టులకన్నా లెక్కలు చెప్పటమంటే నాకు సరదా లేదా ఇంటరెస్టు – మీరేదైనా అనుకోవచ్చు నా అవదానం పిల్లల అటెన్షన్ అంతా మేథ్స్‌పైన్నే వుంది

ఆ సమయంలో పాఠశాల బయట

సార్! సార్! గావుకేకలాంటి శబ్దం వినిపించింది చేతిలో చాక్‌పీసు మరో చేతిలో డస్టర్‌తో బయటికి తొంగి చూశాను

మా అబ్బాయి అయిదవ తరగతి అదేనయ్యా వీరిగాడు! తెలవదా! ఆడినాన్న నేనేనయ్యా! రమణయ్య అంటూరు

సరి రమణయ్య నువ్వే ఎంటి సంగతి?

మావాడు మద్యాన్నం వచ్చాడా? మీరు ఎయంపెట్టడం లేదా? తెల్లారి వచ్చినవాణ్ని మద్యాన్నం వచ్చాడా? లేడా? అని చూడొద్దా? అహఁ బయంపెట్టొద్దా?

ప్రశ్నల వర్షంపైన నా బుద్ధి స్వాదినం తప్పింది అయిదవ తరగతి బిన్నములపైన బిన్నముల కూడిక తీసి వేతలపైన కేంద్రీకరించిన నా అవదానాన్ని రమణయ్య రాకతో వీరిగాడిచోటు వాడి ఉనికిపైన నాకేకాదు మా తరగతి పిల్లలందరి దృష్టి ఆక్రమించుకొంది

వీరిగాడా సార్ వాడు బావిలో దూకతా వుండాడుసార్! ఓ పిల్లవాడు లేచి రపీమని చెప్పాడు

సార్ సార్ వాడు బొంగరాలు ఆడతా వుండాడుసార్! మరో గొంతు

ఉడతలు పడతావుండే ఎరుకల వాళ్ళ దగ్గర చెరువుకాడ వుండాడురా వీరిగాడు ఇంకొకడు చెప్పసాగేడు

చింతకాయలకు చింత చెట్టు ఎక్కాడు అప్పుడే బడికి వస్తున్న ఓ అబ్బాయి ఉవాచ!

నువ్వెక్కడికి వెళ్లావురా బడుద్దాయ్ వాడి వీపు సాపుచేస ఇద్దరి పిల్లల్ని పంపి వీరిగాణ్ని లాక్కుని రమ్మన్నాను రాచబటుల్లాంటి ఇద్దరు పరువెత్తారు ఆలస్యంగా వచ్చిన అబ్బాయిని చూస

వీడు వాడు కలిసే చింతచెట్లు ఎక్కతా వుండారు సార్ రోజూ వీళ్లిద్దరూ ఎగరతా చెట్లెక్కుతా వుంటారు సార్! చాడీలు చెప్పటంలో నెంబరు వన్‌లాంటి అబ్బాయి తరచూ లేవసాగేడు వాణ్ని అదలించి

ఎంరా! నువ్వెందుకు ఆలస్యంగా వచ్చావురా వీరిగాడితో నీకు స్నేహమా?

నేను సంగటి ఎత్తుకుని తాటిమాను గుంటకాడికి వెళ్లి మా యబ్బకు అన్నం వేసి వస్తున్నా సత్తెంగా నాకేమి తెలవదు సరస్వతి సాచ్చిగా సార్

రమణయ్య ఇదంతా వింటూ నాకేసి చూస్తూ

ఇదండీ వీళ్లరావిడి... మీరు ఎయంపెట్టొద్దా? అసలు ఈళ్లకు బయం బక్తి లేకపోయె ఎట్లా సదవతారు'

రమణయ్య చెప్పుకుపోసాగేడు నాకు రమణయ్య పైన వీరిగాడిపైన చెప్పరానంత కోపం వచ్చింది బయం బక్తి టీచర్ల వద్ద పుష్కలంగా వుందంటున్నాడు రమణయ్య పూర్వకాలం మాటేమొ కాని ప్రస్తుతం మా వద్ద లేవు తలిదండ్రుల ముద్దూ ముచ్చట్లు గ్రామ రాజకీయాలు ఎల్లల అతిమేదావి తనం ఇవన్నీ చప్పున చల్లార్చి వేస్తున్నాయి ఇవన్నీ రమణయ్యకు క్రమంగా చెప్పసాగేను అతగాడు అది నిజమే లెండి మీరు తడితే కొడితే సఁయ్‌మని మి మిపిఁ వస్తావుంటే మీరేం చేస్తారు' ఆకాడికి ఈ ... కొచ్చిన (టీచర్లు) వాళ్లల్లో మీరే



కాస్తనయం ఆకాడికి మిమ్మల్ని చూస్తేనే పిల్లకాయలు ఉచ్చలు పోసుకుంటారు అయినా మా వాడిని బయపెట్టండి మేము మిమ్మల్ని మతించేది లేదు వాళ్లమ్మను చూస్తే లెక్క లేదు వాడికి

ఇంతలో వీరిగాడు రానే వచ్చాడు ఏడుస్తూ వచ్చాడు ఈడ్వబడుతూ వచ్చాడు వాణ్ని లాక్కొని వచ్చిన వాళ్లని రక్కుతూ వచ్చాడు వీరిగాణ్ని చూడటంతోటే నాకు కోపం వచ్చింది

ఎక్కడికి వెళ్లావురా? మెల్లగా అడిగాను బదులివ్వడే తలవంచుకున్నవాడు పై కెత్తడే! బదులివ్వడు బెత్తం తీసి ఒకటిచ్చాను అంతే ఊరెత్తుకుని పోయేటట్టు పొలో మని ఏడ్వసాగేడు రమణయ్య వాణ్ని పొదువు కున్నాడు

అణ్ని కొట్టొద్దండి సార్ రమణయ్య కళ్లల్లో అశ్రుదారలు చూశాను

ఎం? ఎందుకని?

కొట్టొద్దండి సార్

బయం బక్తి లేదన్నారు కొడితే వాడేడిస్తే నువ్వేడుస్తున్నావ్ ఏంటిది రమణయ్యా

సార్ లేక లేక పుట్టాడుసార్ నాకు ఆడొక్కడే మాకులాని కంతా ఎకైకసంతు ఈ దెబ్బ సూత్తే ఈ వాతసూత్తే అల్లమ్మ తిండీ తినదు నీళ్లూ తాగదు అంత బెమదానికి ఈడిపైన

అలా మురిపంగా ముద్దుగా మీరు పెంచి బయం పెట్టమంటారు తప్పుచేస్తే తిట్టడం మెల్లగా కొట్టక పోతే బయం ఎలావస్తుంది?

వీరిగాడు ఏడుస్తూనే వున్నాడు రమణయ్య వీరిగాణ్ని ఎత్తుకున్నాడు ఏడవొద్దు అని బుజ్జగిస్తున్నాడు నేను ఇంకేమి చేయలేక వాచ్‌కోసి ఇంటర్వెల్ బెల్ కొట్టమన్నాను పిల్లలంతా బడి వదలి వెళ్లారు రమణయ్యను బెంచీమీద కూర్చోమన్నాను ఇంతవరకు వీరిగాడి మీద కోపంగా వున్న రమణయ్య ఇప్పుడు నా మీద కోపంగా వున్నా నీ నాకు తెలుసు కారణం కొడుకుని కొట్టానని!

బయం పెట్టమంటే కొట్టడమేనా బయంపెట్టండి తిట్టండి అంతేకాని కొట్టేస్తారా? మావాడిలా ఏడ్చిందేలేదు సరైన టీచరండీ మీరు? ఒరేయ్ ఒరేయ్ ఏడవొద్దురా వీరిగా ఏడవకురా మా అమ్మవికదూ మానాయనవి కదూ! చ్ చ్

మాతృ ప్రేమ పితృ ప్రేమ వుండాల్సిందే ఒకే ఒక్క చిన్న దెబ్బకే బెంబేలెత్తి పోవడమా? ఇదేమన్నా బావుంతా?

వీరిగాడు తండ్రి మరుగున అతగాడి మాటలకు ఇంకా వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు

మావాడి పుస్తకాల సంచి ఇవ్వండి ఆ బ్యాగ్ తీసుకున్నాడు రమణయ్య

వస్తాను సార్

వెళ్లిరా

వీరిగాణ్ని పిలుచుకుని వెళుతున్నా

వీరిగాణ్ని!

వీరిగాడు ఇంకరాడు బడికి ఆడు ఎన్ని తప్పులు సేసినా మేం అణ్ని ఇలా కొట్టామా! లేదు మీ సేతులు పడిపోను పిల్లాణ్ని కొడతారా రారా ఈ సదువూవద్దు సట్టుబండలూ వద్దు కయ్యవుంది కాలవవుంది గొడ్డూ గోదావుంది కామందుల కొట్టమూవుంది రమణయ్య మాటలు అవి!

అంటూ రమణయ్య వీరిగాణ్ని అంటే అయిదవ తరగతిలో చదివే కుర్రవాణ్ని తీసుకుని వెళ్లాడు ఇక బడికి పంపడు దండించ మన్నవాడు తేలిగ్గా మందలించడానికని బెత్తంతో కొడితే కసురుకుని వీరిగాడి బవిష్యత్తును కాలరాచాడు

కథ ఇంతటిదో ఆగిపోలేదు నేను రమణయ్య కన్పించినప్పుడల్లా వీరిగాణ్ని స్కూలుకి పంపమని శతపోరాడాను ససేమిరా విన్లేదు నా రోదన తప్పించు కోడానికని తన పెళ్లాం మంగితో మాటాడమన్నాడు ఒదినం మంగిని కలిశాను వీరిగాడు బాగా చదువుతున్నాడు వాడి చదువుని వాడి తెలివి తేటల్ని గొప్పగా జతచేసి చెప్పినా ఆవిడవినా

సర్లెండి మీరెంతో మీ చేతివాటమెంతో మా ఆయన చెప్పారు అయినా పిల్లాణ్ని కొడతారా?

కొట్టేనా? నేను వాణ్ని ఎప్పుడైనా కొట్టేనా? రమణయ్య వచ్చి భయం పెట్టమంటే పూరక అలా కొట్టేను ఆదినం అంతే ఏంరా వీరిగా కొట్టేనా?

ఆరోజు కొట్టలేదా సార్!

ఆరోజు సంగతి వదలేయ్ మునుపు కొట్టేనా?

లేదు

అంతేరా ఎప్పుడూ కొట్టలేదు మంగి! ఇప్పుడెందుకిలా వచ్చానంటే మీ వాడలో వాడు మంచి మార్కులు తెచ్చేవాడు

సారూ ఇది వినండి సతాయించకండి మావాడు మీ పలుగూటానికి ఇంక రాడు నేను పంపినా మా ఇంటాయన పంపడు మా వీరిగాడు వస్తాడేమొ కనుక్కోండి వాడొస్తే పిలుచుకుని వెళ్లండి నా అబ్బెంతరం లేదు

ఏంరా వీరిగా రారా ఇంకెప్పుడూ కొట్టను బడికి రారా కథలు పాటలు చెప్పుకోవచ్చు ఎంచంక్కా ఆటలు ఆడొచ్చు మంచివాడివికదా! బాగా చదివే వాడివి కదరా నామాట వినరా?

నేను రానుసార్ అంటు వీరిగాడు కొట్టానికి కట్టిన ఆవుదూడను పలుపునుండి తీసుకుని పొలం వైపు వెళ్లాడు గుడిసె తలుపు మూసి బీగం వేసి తట్ట నెత్తుకుని చేను కు బయల్దేరింది నేను స్కూలుకి వచ్చేశాను ఇంకా మొదటి గంట కొట్టడానికి అరగంటవుంది ఆలోచిస్తూ కూర్చున్నా తల్లి దండ్రి గురువు– ముగ్గురూ పిల్లవాడి జీవితాన్ని తీర్చిదిద్దేవాళ్లు ఇందులో వీరిగాడి చదువు నిలిచి పోవడానికి ముఖ్య కారణం విలన్ లాంటి రమణయ్యో? నేనా? అన్నం పెట్టి బుజ్జగించి బడికి పంపాల్సిన తల్లా? ఎవరు? ఎవరు?? ఎవరు??? వీరిగాడు బడికి రాడు చదవడు అంతే □

నెలకు రు 1500 సంపాదించండి
ఫొటోగ్రఫీ టీచరు రు 15, ఎలెక్ట్రికల్ గైడు రు 15, టైలరింగు & కట్టింగు రు 15, డ్రాయింగు & పెయింటింగు రు 15, రేడియో గైడు రు 30, 300 కుటీర పరిశ్రమల గైడు రు 35, వివాహపు జీవితము 100 బొమ్మలతో రు 15, రతి శాస్త్రం 188 బొమ్మలతో రు 20, సచిత్ర కొక్కో శాస్త్రము రు 20 పోస్టేజి అదనం
**International Book Agencies,**
(As) Choudhary Khel P O DEBAI
(Dt Bulandshahr) [U P]

గోరంత కార్టూను కొండంత నవ్వు బాలి కార్టూన్లు
2వ భాగం
న్యూస్టూడెంట్స్ బుక్‌సెంటర్
ఏలూరురోడ్. విజయవాడ-2

సిటీ పబ్లిక్ స్కూలు
(ఇంగ్లీష్ మీడియం)
విజయవాడ-8 ఫోన్:63188
L.K.G నుండి 10వ తరగతి వరకు
హాస్టలు, బస్సు సౌకర్యము కలదు.
EMARKAY

Printed and Published for Nageswara Rao Estates Private Ltd , by S Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada 3, Editor S Radhakrishna
Phones Business 61247, 61248, Editorial 75667